మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకుడు మారవేని రంజిత్‌కుమార్

విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాలి

ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్

తెలంగాణ చౌక్, నవంబర్ 22 : విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. వీర్నపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫిసర్‌గా విధులు నిర్వర్తించే ఉద్యోగి నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి గోడదూకి గాయాలపాలైందని డీఈవో ఆమెను బదిలీ చేశారు. రుద్రంగి కేజీబీవీలో సీఆర్పీగా విధులు నిర్వర్తించాలని ఉత్తర్వులు జారీ చేయగా, పక్షం రోజులు తిరగముందే బోయిన్‌పల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫిసర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు గత నెల 29న జారీచేయడమేంటని ప్రశ్నించారు. చొప్పదండి ఎమ్మెల్యే మౌఖిక ఆదేశాల మేరకు పని ప్లెంట్ గురైన ఉద్యోగికి ప్రమోషన్ ఎలా ఇస్తారని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు చెప్పారని పోస్టింగ్‌లు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. చట్టవిరుద్ధమైన పనులు చేసిన డీఈవోను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. సీఎం పర్యటనకు వస్తే ప్రైవేట్ స్కూళ్లకు సెలువులిచ్చి బస్సులు సమావేశానికి తీసుకెళ్లడంపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో తరుచూ ఫుడ్‌పాయిజ్ జరిగి విద్యార్థులు ఆనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కన్వీనర్ రాజు, శ్రీనివాస్, రామ్‌చరణ్ ఉన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నమస్తే కథనానికి స్పందన

వీర్నపల్లి, నవంబర్ 22 : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటు చేసిన స్తంభాలు ఒక ప్రక్కకు ఒరగడంతో ప్రమాదం పొంచి ఉన్న విషయం తెలిసిందే. ఈ నెల 2న 'వంగిన ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు' అనే శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. రైతు వేదికకు వెళ్లే దారిలో రోడ్డు ప్రక్కన నూతన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. వైర్లను అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పనులను సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం పరిశీలించారు. రూ. 3.80లక్షలతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పరిచినట్లు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రవి, మాజీ ఎంపీటీసీ అరుణ్, కాంట్రాక్టర్ బిట్టు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

డబ్బాలో ఇరుక్కున్న కుక్క తల

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 22: మండల కేంద్రంలో తినుబండారాలను తినే క్రమంలో ఓ వీధి కుక్క మెడభాగం ప్లాస్టిక్ డబ్బాలో శుక్రవారం ఇరుక్కున్నది. దీంతో ఆ కుక్క రోడ్డుపై కాసేపు హల్‌చల్ చేసింది. తర్వాత ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించుంటూ రోడ్డుపై వెళ్తుండగా, స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అదికాస్త వైరల్ అయింది.

డబ్బా ఇరుక్కున్న కుక్క

నమస్తే తెలంగాణ CLASSIFIED

BUSINESS OFFER

★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ సంప్రదించండి: పెద్దపల్లి సెల్: 9346756075
NTK-00000

CHANGE OF NAME

★I, Shatraboina Raju S/o.Bhoopathi (Old Name) H.No. 2-18/a/2, Kollamaddi, Srigadha, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name was Changed to SHATRABOINA RAJAIAH S/o. BHOOPATHI (New Name)
NTK-335463

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రుచికరమైన భోజనం అందించాలి

- **కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**
- **నేరెళ్లలోని రెసిడెన్షియల్ విద్యాలయం తనిఖీ**

సిరిసిల్ల రూరల్ నవంబర్ 22: రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని తనిఖీ చేశారు. కిచెన్‌లోకి వెళ్లి కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కూరగాయలు, పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. తర్వాత నర్సింహులపల్లి, తంగళ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. డీఈవో రమేశ్‌కుమార్, టీచర్లు ఉన్నారు.

విద్యార్థులకు పాఠాలు చెబుతున్న సందీప్‌కుమార్ ఝా

ప్రసవాలు సర్కారు దవాఖానలోనే జరగాలి

డీఎంఎచ్‌వో వసంతరావు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 22 : ప్రసవాలు ప్రభుత్వ దవాఖానాలోనే జరిగేలా దృష్టిపెట్టాలని డీఎంఎచ్‌వో వసంతరావు వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం డీఎంఎచ్‌వో ఆదేశాల మేరకు.. అధికారులు బొప్పాపూర్ సబ్ సెంటర్‌లో ఎంసీఎచ్, ఎన్సీడీకి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొదటి 84 రోజుల్లోపే గర్భవతి పేరును నమోదు చేయాలని క్రమం తప్పకుండా పీఎచ్‌సీ, జిల్లా హాస్పిటల్స్‌లో ఆరోగ్య పరీక్షలు వారికి పరీక్షలు చేయించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీకి సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలు సేకరించాలని వారికి ఐరన్ పోలిక్ టాబ్లెట్స్ అందేలా చూడాలని సూచించారు. ఎంసీఎచ్ కో-ఆర్డినేటర్ బాలచందర్, ఎన్సీడీ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఎచ్‌ఈ బాలయ్య, మెడికల్ ఆఫీసర్ ప్రవంతి, చిరంజీవి, సిబ్బంది ఉన్నారు.

ప్రసవాలపై వివరాలు సేకరిస్తున్న అధికారులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 22: బొప్పాపూర్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ. 1.67 లక్షలు మంజూరు కాగా, సదరు చెక్కులను వారికి అందజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి, నాయకులు వంగ శివరాంరెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మనవేణి సత్యం, దేవరెడ్డి, అశ్వక్, కిషన్ ఉన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

ముస్తాబాద్, నవంబర్ 22: ముస్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డిపై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం కోరం లేక వీగిపోయిందని జిల్లా సహకార అధికారి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ముస్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆయన డైరెక్టర్లతో సమావేశమయ్యారు. చైర్మన్‌తో కలిసి 13 మంది డైరెక్టర్లు ఉండగా, వైస్ చైర్మన్ నిమ్మల రవి, డైరెక్టర్లు ఆరుట్ల భాగ్యమ్మ, బద్దిపడిగె బాల్‌రాజు, పెంజర్ల బాలేశ్లు, మిరుదొడ్డి దేవేందర్, గాడిచర్ల రామచంద్రం, కొండం వేణుగోపాల్‌రెడ్డి, యరపు భూమయ్య హాజరయ్యారు. అవిశ్వాసం నెగ్గాలంటే తొమ్మిది మంది డైరెక్టర్ల మద్దతు కావాల్సి ఉండగా, ఎనిమిది మందే హాజరయ్యారు. దీంతో అవిశ్వాసం వీగిపోయినట్లు డీసీవో ప్రకటించారు. పలువురి ఫిర్యాదుల మేరకు సంఘంలో సమగ్ర విచారణ చేపట్టనున్న డీసీవో తెలిపారు.

నైతిక విజయం మాదే..

సహకార సంఘంలో రైతుల సొమ్మును కాపాడేందుకు చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డిపై పెట్టిన అవిశ్వాసం వీడినా.. నైతిక విజయం తమదేనని ఎనిమిది మంది డైరెక్టర్లు పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 13మంది సభ్యులు ఉన్న సహకార సంఘంలో 8మంది సభ్యులు అవిశ్వాసానికి వచ్చారని, దీంతో నైతిక విజయం తమదే నన్నారు. సంఘ అభివృద్ధికి ముందుంటామని, సంఘం నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తామన్నారు. ఇక్కడ వైస్‌చైర్మన్ నిమ్మల రవి, డైరెక్టర్లు ఆరుట్ల భాగ్యమ్మ ,బద్దిపడిగ బాలరాజురెడ్డి, బాలమల్లు, మిరుదొడ్డి దేవేందర్, గాడిచర్ల రామచంద్రం, వేణు, యారపు భూమయ్య ఉన్నారు.

గంభీరావుపేట ఎస్ఐగా శ్రీకాంత్

గంభీరావుపేట, నవంబర్ 22 :గంభీరావుపేట ఎస్ఐగా శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ రెండు నెలల పాటు విధులు నిర్వర్తించిన ఎస్ఐ శివకుమార్ కామారెడ్డి జిల్లాకు బదిలీకాగా, గతంలో బోయినపల్లిలో పని చేసిన శ్రీ కాంత్ గంభీరావుపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

గర్భిణులకు వైద్య సేవలు అందించాలి

గంభీరావుపేట, నవంబర్ 22 : ఏఎన్ఎంలు ఇంటింటి సర్వేలో గర్భిణుల పేర్లు నమోదు చేసుకుంటూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి అంజలి సూచించారు. మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. దీర్ఘకాళిక రక్తపోటు, మధుమేహ వ్యాధి గ్రస్తులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

కమిటీ చైర్మన్ తిరుపతి

రుద్రంగి, నవంబర్ 22 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియామకం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్‌గా బోజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా అమరబండ సాయికుమార్, గుగులోత్ గజన్, ఎసారి శ్రీనివాస్, కారీం అబ్దుల్, బానాల లావణ్య, మర్రి కిషన్, ఏ సంతోష్, ఈ మధు, గోపిడి రవీందర్, ఏనుగుల లచ్చిరెడ్డి, నాగురం శంకరయ్య, మాడిశెట్టి ప్రభాకర్‌ను నియమించినట్లు తెలిపారు. రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం త్వరలోనే పూర్తిస్థాయిలో కొలువుదీరనుందన్నారు.

పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

కూలర్‌ను ప్రారంభిస్తున్న విక్రమ్‌కుమార్‌రెడ్డి

చందుర్తి, నవంబర్ 22 : మండలంలోని ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలకు ఎస్‌బీఐ ఉద్యోగి మారెల్లి విక్రమ్‌కుమార్ రెడ్డి శుక్రవారం వాటర్ కూలర్‌ను అందజేశారు. విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం సుమారు 30 వేల విలువ గల వాటర్ కూలర్‌ను అందజేసిన విక్రమకుమార్‌రెడ్డిని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శీలం సునీతరాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చెర్మన్ దర్ర గోదవారి, గుర్రం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బీడీ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

వేములవాడ ,నవంబర్ 22 : ఈ నెల 24న రాజన్న సిరిసిల్ల జిల్లా బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్లలోని సుభాష్‌నగర్‌లో బీడీ కార్మిక మహాసభ సందర్భంగా వేములవాడలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. బీడీ పరిశ్రమలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, తమ హక్కుల కోసం ఈ మహాసభను నిర్వహిస్తున్నామని నాయకులు వెల్లడించారు. ప్రధానకార్యదర్శి రాములు, బీడీ సంఘం జిల్లా నాయకురాలు కేవీ అనసూర్య, గంగవ్వ, రేష్మ, రాధిక పాల్గొన్నారు.

రైతులు జింక్ సల్ఫేట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట, నవంబర్ 22 : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల రైతులు తమ వ్యవసాయ పోలాలలో వాడుకోవాలని ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 కిలోల బ్యాగు ధర రూ. 500 ఉందని కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూమి సారాన్ని కాపాడుకోవాలని కోరారు.

వరి కొయ్యలు కాల్చొద్దు

ముస్తాబాద్, నవంబర్ 22 : రైతులు వరి పంటలోని వరికొయ్యలను కాల్చొద్దని వ్యవసాయ అధికారి అనూష శుక్రవారం సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు తెలిపారు. పొలాల్లో కొయ్యలు కాల్చడంతో భూ సారం తగ్గి దిగుబడులు తాయని వివరించారు. వరి కొయ్యలు కాల్చకుండా కలియ దున్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రేవతి, వెంకటేశ్, నరేశ్, సౌమ్య కీర్తన, అఖిల పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

కాంగ్రెస్‌పాలనలో విద్యారంగం నిర్వీర్యం

బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. ఇటీవల నారాయణపేట జిల్లాలో మధ్యాహ్న భోజనం వికటించి వంద మంది విద్యార్థులకుపైగా ఫుడ్ పాయిజన్‌తో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదకొండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖపై కనీసం ఒక్క సమీక్ష నిర్వహించలేదని ఆరోపించారు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్న చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఏదో ఘతన సాధించామని విజయోత్సవ సభలు పెడుతున్న రేవంత్‌రెడ్డికి విద్యార్థుల కష్టాలు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. విద్యాశాఖపై వెంటనే సమీక్ష నిర్వహించి విద్యారంగ సమస్యలను తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాలను ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో సందర్శించాలన్నారు. ఈ సమావేశంలో మట్టే శ్రీనివాస్, కోడం వెంకటేశ్, ఒగ్గు అరవింద్, అనీల్‌గౌడ్, మూడ సాయి, కోడి రోహిత్, సామల శ్రీకాంత్, వెలుముల శ్రీనివాస్, కొండి నవీన్, గణేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత రవిగౌడ్

మాట్లాడుతున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి జిల్లా కన్వీనర్ రాములు

ఆత్మగౌరవ సభకు తరలిరండి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 22 : జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా కన్వీనర్ రాగుల రాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక లహరి కల్యాణ మండపంలో నిర్వహించే సభకు ముఖ్య అతిథులుగా వివేక్ వెంకటస్వామి, పొన్నాల లక్ష్మయ్య, రెంజర్ల రాజేశ్, మందాల భాస్కర్, మాజీ డీఎస్పీ దామెర నర్సయ్య, తదితర నాయకులు హాజరవుతారన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సభకు లక్షకుపైగా రావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి..

బుచ్చిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ముస్తాబాద్, నవంబర్ 22 : ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ విరమణ తేదీ ఉంటుందని, పనిచేసిన కాలంలో ఆయన చేసిన సేవలు ప్రజల్లో స్థిరస్థాయిగా నిలుస్తాయని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేసిన వీ బుచ్చిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ ఉంటుందన్నారు. వెలుముల బుచ్చిరెడ్డి 38 ఏళ్ల పదవి కాలంలోఎందరో విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యతను పెంపొందించి ఉన్నతంగా ఎదిగేలా కృషి చేశారని కొనియాడారు. అనంతరం బుచ్చిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఏఎంసీ చైర్ పర్సన్ తలారీ రాణి, నాయకులు పెద్ది గారి శ్రీనివాస్, తిరుపతి, మండల విద్యాధికారి రాజిరెడ్డి వివిధ పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోనరావుపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం

మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్

కోనరావుపేట, నవంబర్ 22 : మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షుడిగా కచ్చకయాల ఎల్లయ్య, వైస్ చైర్మన్‌గా తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్‌గా మందల లింభయ్య, వెంగళ్ల వెంకటేశ్వర్లు, సాసల మల్లేశం, అప్పాల నాగభూషణం, ఇస్లావత్ వాల్య, మహ్మద్ అజీమ్ పాషా, గొట్టిపతి లత, ఎం శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల ప్రభాకర్, నాయిన్ ప్రభాకర్, ఉప్పల రాజేందర్, భాశెట్టి నాగరాజు, కొలనూర్ సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెట్ అధికారి, ఏడీఏ వేములవాడ, ప్రత్యేకాధికారి నిజామాబాద్‌ను నిమమించారు.

భక్తజన సంద్రం.. రాజన్న క్షేత్రం

వేములవాడ టౌన్, నవంబర్ 22 : రాజన్న ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. రాజన్న సన్నిధితో పాటు అనుబంధ ఆలయాలైన భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, నగేశ్వరాలయాలు భక్తుల సందడి నెలకొంది. ఉదయం 6 నుంచే ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయింది. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొందరూ కుంకుమపూజలు, సత్యనారాయణవ్రతాలు, చండీహోమాలు, కల్యాణ మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 40 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా దాదాపు రూ. 18 లక్షలకుపైగా ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

కార్తీకదీపం వెలిగిస్తున్న భక్తురాలు

గర్భగుడిలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఆలయంలో ఉద్యోగులకు ఉద్యోగోన్నతి

వేములవాడ టౌన్, నవంబర్ 2: రాజన్న ఆలయంలో నలుగురు రికార్డు అసిస్టెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆలయ ఈవో వినోద్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. పోతారం శ్రీనివాస్, వై శివకుమార్, నీలి సుశీల్‌కుమార్, తాళ్లపల్లి అజయ్‌కుమార్‌కు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. ఇక్కడ ఆలయ ఏఈవో శ్రవణ్, పర్యవేక్షకురాలు పూజిత, సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీమోహన్, ఉన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శిగా రమేశ్

కలెక్టరేట్, నవంబర్ 22 : సీపీఎం జిల్లా కార్యదర్శిగా మూశం రమేశ్ రెండో సారి ఏకగ్రీవ ఎన్నికయ్యారు. 19, 20 తేదీల్లో జరిగిన సీపీఎం జిల్లా మహాసభలో మూశం రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ రెండో సారి పార్టీ కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు టీ స్కైలాబ్ బాబు, జిల్లా సీపీఎం సభ్యులకు, జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో జిల్లాలోని ప్రజా సమస్యలపై బడుగు, బలహీన వర్గాల కోసం వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం నావంతు బాధ్యతగా పని చేస్తానన్నారు.

వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాజు

వేములవాడ రూరల్, నవంబర్ 22: వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అధ్యక్షుడిగా నాగయ్యపల్లి మాజీ సర్పంచ్ రొండి రాజు, వైస్ చైర్మన్‌గా కనికరపు రాకేశ్, డైరెక్టర్ రాగిరి నాగరాజు, ఖమ్మం గణేశ్, పాలకుర్తి పర్శరాములు, వస్తాద్ కృష్ణప్రసాద్, మానుపాటి పర్శరాములు, షేక్ సబీర్, మ్యాక ప్రవంతి, కత్తి కనుకయ్య, చెరుకు శంకరయ్య, గుర్రం విద్యాసాగర్, దైత్ కుమార్, చీకోటి నాగరాజు, నాంపెల్లి పీఏసీ చైర్మన్, జిల్లా మార్కెట్ అధికారి, వేములవాడ ఏడీఏ, మున్సిపల్ చైర్‌పర్సన్లను డైరెక్టర్లుగా నియమించారు.

విద్యార్థుల ప్రాణాలతో సర్కారు చెలగాటం

ముస్తాబాద్, నవంబర్ 22: గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల ప్రాణాలో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు ఎక్కువైనట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు నిత్యం అందోళనలు చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్‌తో ఓ విద్యార్థిని ప్రాణాపాయ స్థితిలో ఉందన్నారు. సరైనన సదుపాయాలు లేక హాస్టల్‌లో పాముకాటుకు విద్యార్థులు గురవుతున్నారని చెప్పారు. నారాయణపేట జడ్పీహెచ్‌లో ఫుడ్ పాయిజన్‌తో 50మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారన్నారు. విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు.. ప్రాణాలతో బయటపడితే చాలు.. అనే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

పెద్దలింగాపూర్‌లో విద్యుత్ మోటర్ చోరీ

ఇల్లంతకుంట, నవంబర్ 22 : మండలంలోని పెద్దలింగాపూర్‌కు చెందిన ఇద్దరు రైతులకు చెందిన విద్యుత్ మోటర్లు, వైర్ చోరీ చేసినట్లు శుక్రవారం గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన కేతిరెడ్డి నవీన్ రెడ్డి, రాంరెడ్డికి చెందిన మోటర్